Surya's

# భారత ప్రధాన మంత్రులు

రచయిత : ఆవంచ శ్రీనాథుడు



# భారత ప్రధాన మంత్రులు

రచయిత

**ఆవంచ శ్రీనాథుడు**

**వెల : 60/-**

# భారత ప్రధానమంత్రులు

స్వతంత్ర భారతదేశ ప్రధాని, మొత్తం భారత ప్రభుత్వంలోనే అతి శక్తివంతమైన వ్యక్తి. సాంకేతికంగా ప్రధానమంత్రి కంటే భారతరాష్ట్రపతి పదవి ఉన్నతమైనదే అయినా, దేశానికి రాష్ట్రపతే ప్రథమ పౌరుడే అయినా, ఆయనే దేశంలో సర్వంసహాధికారాలు ఉన్నవాడైనా, వాస్తవానికి ఆ హక్కులను, కార్యరూపంలోకి తెచ్చేవాడు ప్రధానమంత్రే. అందుకే దేశ ప్రభుత్వ యంత్రాంగంలో ఎవరైనా ప్రధానమంత్రి తరువాతే. ఏ పార్లమెంటరీ విధాన పాలనగల ప్రజాస్వామ్యదేశంలో నయినా ! ఒక విచిత్ర సంప్రదాయం ఏమంటే దేశాధ్యక్షుని పదవి, బాధ్యతలు కేవలం అలంకారప్రాయం అయినవే. ప్రధానమంత్రికే ప్రభుత్వాన్ని నడపవలసిన బాధ్యత ఉంటుంది. 21వ శతాబ్దిలో భారతదేశం ప్రపంచంలో చాలా శక్తివంతమైన దేశాలలో ఒకటిగా ఆవిర్భవిస్తున్నందువలన, ప్రపంచ రాజకీయ రంగస్థలం మీద భారతదేశ ప్రధానమంత్రి పదవి చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

భారతదేశం బ్రిటిష్ రాజ్యాంగాన్ని నమూనాగా తీసుకొని, పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని అనుసరిస్తున్నది. ఈ విధానంలో ప్రధాని పార్లమెంటుకు ఎన్నుకొనబడిన అధిక సంఖ్యగల సభ్యులు ఉన్న పార్టీకి నాయకుడో లేక, కొన్ని రాజకీయ పక్షాలు కలిసినప్పుడు ఆ పార్టీల వారందరు కలసి పార్లమెంటులో సగంకంటే అధిక సంఖ్యాబలం ఉంటే, వారికి నాయకునిగా వ్యవహరించటానికి అంగీకారం కుదిరిన వ్యక్తి, ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టవలసి ఉంటుంది. మొత్తం పార్లమెంటు సభ్యుల (లోక్‌సభ + రాజ్యసభ) సంఖ్యకాక ప్రధానంగా లోక్‌సభలో బలపరచేవారు అధిక సంఖ్యాబలం ఉంటే చాలు. ప్రధాని పదవిని స్వీకరించే వ్యక్తి ఉభయ సభలలో ఏదో ఒక సభలో ఒకదానిలో సభ్యునిగా ఉండాలి. లేకపోతే పదవిని స్వీకరించిన ఆరు నెలలలోపుగా ఏదో ఒక సభకు సభ్యునిగా ఎన్నుకొనబడాలి.

## ప్రధానమంత్రి నియామకం

భారతరాష్ట్రపతి ప్రధానిని లాంఛనంగా నియమిస్తాడు. లోక్‌సభలో అత్యధిక స్థానాలు పొందిన రాజకీయ పక్షపు నాయకుడిని దేశాధ్యక్షుడు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయవలసిందిగా ఆహ్వానిస్తాడు. ఏ ఒక రాజకీయ పక్షము లోక్‌సభలో అధిక స్థానాలను

పొందటంలో విఫలం చెందితే, కొన్ని రాజకీయ పక్షాల కూటమి లేక సమాఖ్య యొక్క నాయకున్ని దేశాధ్యక్షుడు, ప్రధానిగా నియమించవచ్చు. లేక మిగిలిన అన్ని రాజకీయ పక్షాలకంటే అధిక స్థానాలను పొందిన పార్టీ నాయకున్ని అయినా ఆహ్వానించవచ్చును. ఎలా అయినా ! ప్రధాని ఎన్నికలలో దేశాధ్యక్షుని పాత్ర కేవలం నామమాత్రమే అని చెప్పవచ్చు. లోక్‌సభలో అధిక స్థానాలను పొందిన రాజకీయపక్ష నాయకుడు లేక రాజకీయ పక్షాల కూటమి యొక్క నాయకుడు అయి ఉండాల్సిందేగాని, అధిక స్థానాలను పొందలేకపోయిన వ్యక్తిని ప్రధానమంత్రిగా ఆహ్వానించటం వీలుకాదు.

## అధికారాలు - బాధ్యతలు

రాష్ట్రపతిచే నామమాత్రంగా నియమించబడే ప్రధాని తన మంత్రిమండలిని ఎన్నుకొనవలసి ఉంటుంది. తన మంత్రిమండలిలోని సభ్యులను నియ మించటానికి రాష్ట్రపతికి సూచించడమే కాకుండా, వారు నిర్వహించవలసిన శాఖలను కూడా సూచిస్తాడు. ప్రధాని ఏ మంత్రినైనా మంత్రిమండలి నుంచి తొలగించవచ్చు. మంత్రి మండలి సమావే శాలకు ప్రధానమంత్రే అధ్యక్షత వహిస్తాడు. అతడు ప్రభుత్వ విధానాలను నిర్ణయించి, నిర్దేశిస్తాడు. ప్రధానమంత్రి వివిధ మంత్రిత్వ శాఖల కార్యక్రమా లను సంయోజపరుస్తూ, ఆయా శాఖల మధ్య వచ్చే అభిప్రాయ భేదాలను పరిష్కరిస్తాడు. దేశాభివృద్ధి ప్రణాళికను తయారు చేయటం ప్రధానమైన విధి ప్రధానమంత్రిదే అయినందున ఆయన ప్రణాళికా సంఘం అధ్యక్షుని (ఛైర్‌పర్సన్ ఆఫ్ ది ప్లానింగ్ కమిషన్)గా వ్యవహరిస్తాడు.

ప్రధాని పరిపాలనా వ్యవహారాలలో ముఖ్యమైనవి హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయాధీశులు, ప్రధాన ఎన్నికల కమిషనర్, కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌ల నియామకంలో రాష్ట్రపతికి సలహాలనిస్తాడు. పార్లమెంటు సభాసమావేశాల నిర్వహణకు, తాత్కాలికగా విరామం కల్పించటానికి, లోక్‌సభను రద్దు చేయటానికి, అత్యయిక పరిస్థితిని ప్రకటించటానికి కూడా రాష్ట్రపతికి సలహాలను ఇచ్చే అధికారం ప్రధానికి ఉంటుంది. ప్రధాని రాష్ట్రపతికి, మంత్రిమండలికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తాడు.

## భారతదేశం స్వతంత్రదేశం అయినప్పటినుంచి ఇప్పటివరకు ప్రధాన మంత్రులు - సమీక్ష

1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీనుంచి ఇప్పటివరకు భారతదేశానికి 14 మంది వ్యక్తులు ప్రధానమంత్రులుగా పనిచేశారు. మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆయన మరణం వరకు నాలుగు పర్యాయాలు ప్రధాన మంత్రిగా పని చేశారు. 1947-52, 1952-1957, 1957-62 చివరగా 1962-64 వరకు ఆయన ప్రధాన మంత్రిత్వం కొనసాగింది. 27.5.1964న ఆయన మరణించారు. ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా ప్రియదర్శినీ గాంధీ మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేసింది. 1966-71, 1971-77 తిరిగి 1980-84. అలాగే భారతీయ జనతా పార్టీకి చెందిన అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా మూడుసార్లు - 1996లో (16.5.96 నుండి 1.6.96 వరకు) పదహారు రోజులు, 19.3.1998 నుంచి 22.5.2004 వరకు పూర్తికాలంపాటు; మధ్యలో ఒకసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి లోక్‌సభలో తన బలాన్ని నిరూపించుకోలేక కొన్నిరోజుల పాటు మాత్రమే ఆ పదవిని నిర్వహించారు. గుల్జారీలాల్ నందా రెండుసార్లు క్రొత్త ప్రధానిని ఎన్నుకొనటానికి ముందు 27.5.1964 నుంచి, 9.6.1964 వరకు పండిట్ నెహ్రూ మరణం తరువాత, లాల్ బహదూర్ శాస్త్రి అకస్మాత్తుగా గుండె ఆగిపోయినందు వలన కలిగిన మరణంచేత 11.1.1966 నుంచి 24.1.1966న శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నుకొనేటంత వరకు ప్రధానిగా పనిచేశాడు. అయితే భారత రాజ్యాంగంలో తాత్కాలిక ప్రధాని అనే పదమే లేనందువలన ఆయనను కూడా ప్రధానుల జాబితాలో చేర్చవలసిందే. కానీ సాధారణంగా ఆయనను పూర్తి ప్రధానిగా పరిగణించటంలేదు.

స్వాతంత్ర్యంపొందిన నాటి నుంచి సుమారు ముప్పై సంవత్సరాలపాటు అంటే 15.7.1947 నుంచి 24.3.1977 వరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ప్రధాని పదవిని నిర్వహించారు. 1977లో (24.3.1977)న భారత జాతీయ కాంగ్రెస్సేతర రాజకీయ పక్షానికి చెందిన తొలి ప్రధానిగా మొరార్జీదేశాయ్ పనిచేశాడు. 1989లో జనతాదళ్‌కు చెందిన విశ్వనాథ ప్రతాప్‌సింగ్ జనతాదళ్ పార్టీకి చెందిన వ్యక్తిగా, ఆ పార్టీకి చెందిన మొదటి ప్రధానమంత్రిగా పనిచేశాడు. 1996లో భారతీయ జనతా (పాత భారతీయ జనసంఘ్) పార్టీకి చెందిన వ్యక్తి మొదటి ప్రధానమంత్రి అయినాడు. తిరిగి ఆయన 1998లోను 1999లోను ప్రధానమంత్రి అయినాడు. 2004 మేలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందు వలన

డా. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఎన్నుకొనబడి, 19.5.2004న వివిధ పార్టీల (యు.పి.ఏ.) ప్రతినిధిగా ఎన్నుకోబడి 22.5.2004న ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏనాడూ లోక్‌సభకు ఎన్నిక కాకుండానే ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన ఏకైక ప్రధాని డా. మన్మోహన్‌సింగే.

మరల మరల ప్రధానులుగా పదవీ స్వీకారం చేసినందున వారు మొత్తం పదిహేడు మందిగా పేర్కొన్నా, ప్రధానులుగా చేసిన వ్యక్తులు 14 మంది మాత్రమే. ఇందులో తాత్కాలికంగా ప్రధానిగా పనిచేసిన గుల్జారీలాల్ నందా కూడా చేర్చబడ్డాడు. మొత్తం పదమూడు మంది ప్రధాన మంత్రులలో నలుగురు అలహాబాద్ (త్రివేణి సంగమం)లో పుట్టినవారైతే, ముగ్గురు ప్రధానమంత్రులు అలహాబాద్ విశ్వవిద్యాలయలో విద్యను అభ్యసించినవారే. ఇద్దరు ప్రధానమంత్రులు అలహాబాద్ లోక్‌సభ స్థానాల నుంచి పార్లమెంట్ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించినవారు. ఈ విధంగా అలహబాద్ పట్టణం మొత్తం పధ్నాలుగు మంది ప్రధానమంత్రులలో (తాత్కాలిక ప్రధానమంత్రితో సహా) ఎనిమిది మందిని ప్రధానులుగా చేయటంలో ఏదో ఒక విధమైన పాత్రను పోషించింది అని చెప్పవచ్చు. మొత్తం 13 మంది ప్రధానమంత్రులలో ఏడుగురు ఉత్తరప్రదేశ్‌లో జన్మించినవారే. తొమ్మిదిమంది ప్రధానమంత్రులు ఉత్తరప్రదేశ్‌లో విద్యను అభ్యసించిన వారు. పదిమంది ప్రధానమంత్రులు ఉత్తరప్రదేశ్‌లోని పార్లమెంటరీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించినవారే. ఈ విధంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఏదో విధంగా 14 మంది ప్రధానమంత్రులలోను తొమ్మిదిమందికి స్థావరంగా నిలిచింది.

భారత ప్రధానమంత్రి అధికార నివాసం కొత్తఢిల్లీలోని 7, రేస్‌కోర్సురోడ్డు. కొందరు ప్రధానమంత్రులు తమ అధికారిక నివాసంలో కొంతభాగాన్నే తమ కార్యాలయంగా కూడా ఉపయోగించుకున్నారు. అంటే ఇంతకుముందు రోజుల్లో 7, రేసు కోర్సు రోడ్డు అనేక సమయాలలో ప్రధానమంత్రి కార్యాలయంగా కూడా పనిచేసిందన్నమాట. ప్రస్తుతం ప్రధాన మంత్రిగా వ్యవహరిస్తున్న డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిత్వ కార్యాలయం 7, రేస్‌కోర్స్ రోడ్డులో కాకుండా న్యూఢిల్లీలోని కేంద్ర సచివాలయంలోని సౌత్ బ్లాక్ (దక్షిణ గదుల సమూహం)లో ఉన్నది.

ఇప్పటి వరకు భారతదేశ ప్రధానమంత్రులుగా పనిచేసిన వారి సంక్షిప్త వ్యక్తిగత వివరాలు.

| వ. సం. | పేరు | పదవిని స్వీకరించిన తేదీ | పదవి విరమణ తేదీ | రాజకీయ పక్షము | జన్మస్థలం | విద్యార్హతలు | ప్రాతినిధ్యం వహించిన స్థలము | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** |
| 1. | జవహర్‌లాల్ నెహ్రూ | 15.08.1947 | 27.05.1964 | భారత జాతీయ కాంగ్రెస్ | అలహాబాద్, ఉత్తర ప్రదేశ్ | హారో, ట్రినిటీ కాలేజ్, కేంబ్రిడ్జి, ఇంగ్లాండు | అలహాబాద్, ఉత్తరప్రదేశ్ | ప్రథమ భారత ప్రధాని, 17 సం. పాటు ప్రధాని పదవిని అధిష్టించిన వ్యక్తి |
| 2. | గుల్జారీలాల్‌నందా | 27.05.1964 | 09.06.1964 | భారత జాతీయ కాంగ్రెస్ | అలహాబాద్ | పంజాబ్ విశ్వ విద్యాలయం, సియాల్‌కోట్ | ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర | కేవలం తాత్కాలిక ప్రధాని |
| 3. | లాల్‌బహదూర్ శాస్త్రి | 09.06.1964 | 11.01.1966 | భారత జాతీయ కాంగ్రెస్ | ముఘల్ సరాయ్ ఉత్తరప్రదేశ్ | కాశీ విద్యాపీఠ్, వారణాసి ఉత్తరప్రదేశ్ | అలహాబాద్, ఉత్తరప్రదేశ్ | పదవిలో ఉండగానే మరణం సంభ వించింది. |
| 4. | గుల్జారీలాల్‌నందా | 11.01.1966 | 24.01.1966 | భారత జాతీయ కాంగ్రెస్ | సియాల్‌కోట్, పంజాబ్ | అలహాబాద్ విశ్వవిద్యా లయం, ఉత్తరప్రదేశ్ | బొంబాయి మహారాష్ట్ర | కేవలం తాత్కాలిక ప్రధాని |
| 5. | ఇందిరాప్రియదర్శిని | 24.01.1966 | 24.03.1977 | భారత జాతీయ కాంగ్రెస్ | అలహాబాద్, ఉత్తరప్రదేశ్ | విశ్వభారతి విశ్వవిద్యా లయం, పశ్చిమబెంగాల్ ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యా లయం, ఇంగ్లాండ్. | రాయ్‌బెరెల్లీ, (ఉత్తరప్రదేశ్) మెదక్, (ఆంధ్ర ప్రదేశ్) | |
| 6. | మొరార్జీదేశాయ్ | 24.03.1977 | 28.07.1979 | జనతాపార్టీ | భాదేలీ, గుజరాత్ | విల్సన్ కాలేజీ, ముంబాయి, | సూరత్, గుజరాత్ | మొదటి కాంగ్రేస్సేతర పార్టీకి చెందిన ప్రధాని |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 7. | చౌధురీ చరణ్‌సింగ్ | 28.07.1979 | 14.01.1980 | జనతా పార్టీ | మీరట్, ఉత్తరప్రదేశ్ | (తెలియవు) | బాగ్‌పట్, ఉత్తరప్రదేశ్ | పదవీ కాలంలో ఏనాడూ పార్లమెంట్‌ను ఎదుర్కొనని ప్రధాని. |
| 8. | ఇందిరాగాంధీ | 14.01.1980 | 31.10.1984 | భారత జాతీయ కాంగ్రెస్ | అలహాబాద్, ఉత్తరప్రదేశ్ | విశ్వభారతి విశ్వవిద్యాలయం, పశ్చిమబెంగాల్ ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయం, ఇంగ్లాండ్. | రాయ్‌బెరెల్లీ, (ఉత్తరప్రదేశ్) మెదక్, (ఆంధ్రప్రదేశ్) | |
| 9. | రాజీవ్ గాంధీ | 31.10.1984 | 02.12.1989 | భారత జాతీయ కాంగ్రెస్ | బొంబాయి, మహారాష్ట్ర | ఇంపీరియల్ కాలేజ్ లండన్, ట్రినిటీకాలేజ్ కేంబ్రిడ్జి, ఇంగ్లాండ్. | అమేథీ, ఉత్తరప్రదేశ్ | |
| 10. | విశ్వనాథ్‌ప్రతాప్ సింగ్ | 02.12.1989 | 10.11.1990 | జనతాదళ్ | అలహాబాద్, ఉత్తరప్రదేశ్ | అలహాబాద్ విశ్వవిద్యాలయం అలహాబాద్ ఉత్తరప్రదేశ్ పూనే విశ్వవిద్యాలయం పూనే, మహారాష్ట్ర. | | |
| 11. | చంద్రశేఖర్ (సింగ్) | 10.11.1990 | 21.06.1991 | జనతాదళ్ | ఇబ్రహీంపట్టి ఉత్తరప్రదేశ్ | అలహాబాద్ విశ్వవిద్యాలయం, ఉత్తరప్రదేశ్ | ఫతేపూర్, (ఉత్తరప్రదేశ్) బాలియా, (ఉత్తరప్రదేశ్) | |
| 12. | పి.వి. నరసింహారావు | 21.06.1991 | 16.05.1996 | భారత జాతీయ కాంగ్రెస్ | కరీంనగర్, (ఆంధ్రప్రదేశ్) | ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆం.ప్ర. బొంబాయి విశ్వ విద్యాలయం, మహారాష్ట్ర నాగపూర్ విశ్వవిద్యాలయం, నాగపూర్. | నంద్యాల ఆంధ్రప్రదేశ్ | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 13. | అటల్ బిహారీ వాజ్‌పేయి | 16.05.1996 | 01.06.1996 | భారతీయ జనతా పార్టీ | గ్వాలియర్, మధ్యప్రదేశ్ | నాగపూర్, మహారాష్ట్ర లక్ష్మీబాయ్ కాలేజీ, గ్వాలియర్, మధ్యప్రదేశ్; డి.ఏ.వి. కాలేజీ, కాన్పూర్, ఉత్తరప్రదేశ్. | లక్నో ఉత్తరప్రదేశ్ | |
| 14. | హెచ్.డి.దేవేగౌడ | 01.06.1996 | 21.04.1997 | జనతాదళ్ | హర్దనహళ్లి, కర్ణాటక | డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, ఎ.యం.ఐ.ఇ హసన్ ఛాప్టర్, కర్ణాటక. | కనకపురా, హసన్, కర్నాటక | |
| 15. | ఇందర్‌కుమార్ గుజ్రాల్ | 21.04.1997 | 19.03.1998 | జనతాదళ్ | జీలం (ఇప్పుడు పాకిస్తాన్‌లో ఉన్నది) | డి.ఏ.వి.కాలేజ్, హెయిరీ కాలేజ్ ఆఫ్ కామర్స్, యూనివర్శిటీ ఆఫ్ పంజాబ్. | జలంధర్, పంజాబ్. | |
| 16. | అటల్‌బిహారీ వాజ్‌పేయి | 19.03.1998 | 22.05.2004 | భారతీయ జనతా పార్టీ | గ్వాలియర్ మధ్యప్రదేశ్ | లక్ష్మీబాయ్ కాలేజ్, గ్వాలియర్, మ.ప్ర.; డి.ఏ.వీ. కాలేజీ, కాన్పూర్, ఉ.ప్ర. | లక్నో, ఉత్తర ప్రదేశ్ | |
| 17. | డా. మన్మోహన్‌సింగ్ | 22.05.2004 | 25.05.2014 | భారత కాంగ్రెస్ పార్టీ | గాహ్ (ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్నది) | పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీఘర్ సెయింట్ జాన్స్ కాలేజ్ కేంబ్రిడ్జి. | రాజ్యసభ సభ్యునిగా అస్సాం రాష్ట్రం నుంచి | రాజ్య సభకు ఎన్నికైన ఏకైక ప్రధాని |
| 18. | నరేంద్రమోదీ | 26.05.2014 | ప్రస్తుతం | భారతీయ జనతా పార్టీ | గుజరాత్ | ఎమ్. ఏ (పొలిటిక్స్) | వారణాశి, ఉత్తరప్రదేశ్ | |

# భారత ఉప ప్రధాన మంత్రి

భారత ఉపప్రధాన మంత్రి భారత ప్రభుత్వానికి చెందిన కేంద్ర మంత్రి మండలిలో సభ్యుడు. ఇది భారత రాజ్యాంగంలో పేర్కొనబడిన పదవి కాదు. ఈ పదవికి ఎటువంటి ప్రత్యేక అధికారాలు ఉండవు. సాధారణంగా ఉప ప్రధానమంత్రి కూడా దేశీయాంగ శాఖామంత్రి, ఆర్థిక మంత్రి పదవులకు వలెనే ఒకే కీలక శాఖను నిర్వహిస్తుంటారు. భారత రాజ్యాంగం ప్రత్యేకంగా పేర్కొనకపోయినా, ప్రధాన మంత్రినే "మంత్రి మండలిలో సమానులలో ప్రథముడు" అని పేర్కొనబడి ఉన్నందున ఉపప్రధాన మంత్రి యొక్క స్థానం ఒక్కొక్కప్పుడు కొన్ని కొన్ని ప్రభుత్వాలకు సుస్థిరత, బలాన్ని సమకూర్చటానికి ఒక శక్తివంతుడైన వ్యక్తిని నియమించటం జరుగుతుంది. లేకపోతే జాతీయ విపత్తు (అత్యయిక పరిస్థితులు)లలో అధికార బాధ్యతల నిర్వహణలో క్రమ విధానం నిర్దేశించటానికి ఈ పదవిని సృష్టించవచ్చు. స్వతంత్ర భారతదేశంలో మొదటి ఉపముఖ్య మంత్రి సర్దార్ వల్లభాయిపటేల్. ఈ పదవిని ఇప్పటి వరకు నిర్వహించిన వారిలో చివరి వ్యక్తి 2004 మేలో ఏర్పడిన ప్రభుత్వానికి ముందు ఉన్న భారతీయ జనతాపార్టీకి చెందిన ప్రభుత్వంలోని లాల్‌కృష్ణ అద్వానీ.

ఉప ప్రధానికి, ప్రధాని హాజరుగా లేనప్పుడు మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహించటానికి తప్ప, వేరే ఇతర ప్రత్యేక అధికారాలు ఏమీలేవు. ప్రధాని తీవ్రంగా జబ్బు పడినప్పుడో, మరణం సంభవించినప్పుడో ప్రధానితో సమాన బాధ్యతలను స్వీకరించ వచ్చును.

# భారత ఉపప్రధాన మంత్రులు

| | |
|---|---|
| 1. సర్దార్ వల్లభాయి పటేల్ | - 1947 - 1950 (జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో) |
| 2. మొరార్జీదేశాయ్ | - 1967 - 1969 (ఇందిరాగాంధీ ప్రభుత్వంలో) |
| 3. చౌధురీ చరణ్‌సింగ్, జగజ్జీవన్‌రామ్ | - 1979 |
| 4. యశ్వంతరావ్ బల్వంతరావ్ చవాన్ | - 1979 - 1980 |
| 5. చౌధరీ దేవీలాల్ | - 1989 - 1990 (వి.పి.సింగ్ ప్రధాన మంత్రిత్వంలో) |
| 6. చౌధరీ దేవీలాల్ | - 1990 -1991 (చంద్రశేఖర్ ప్రధాన మంత్రిత్వంలో) |
| 7. లాల్ కృష్ణ అద్వానీ | - 2002-2004 (అటల్ బిహారీ వాజ్‌పేయ్ ప్రధాన మంత్రిత్వంలో) |

## మొదటి ప్రధానమంత్రి

# జవహర్‌లాల్‌నెహ్రూ (14-11-1889 నుండి 27-5-1964)

పదవీకాలం 15-8-1947 నుంచి 27-5-1964 వరకు



జవహర్‌లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశపు ప్రప్రథమ ప్రధానమంత్రి, భారత జాతీయ కాంగ్రెస్‌కు ప్రథమ శ్రేణి నాయకుడు, స్వాతంత్ర్య సంగ్రామయోధుడు, అంతర్జాతీయ రాజకీయాలలో ప్రముఖునిగా వెలుగొందినవాడు, రెండవ ప్రపంచ యుద్ధానంతర అగ్రశ్రేణి మహానాయకులలో ఒకనిగా కీర్తిపొందినవాడు, అలీనోద్యమ విధానసృష్టికర్త, నవభారత నిర్మాణ రూపశిల్పి, అరవై సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రధానమంత్రిగా పనిచేసినవాడు, గొప్పరచయిత, ఆదర్శవాది, ప్రపంచశాంతికోసం, మతాతీత ఆదర్శ రాజకీయం కోసం నిరంతరం తపించి కృషిసల్పిన మహామహుడుగా ప్రసిద్ధిపొందినవాడు.

జవహర్ అనేది పర్షియన్ భాషాపదం. ఆ భాషలో దానిని జవహర్–ఇ–లాల్ అంటారు. దాని అర్థం ఎఱ్ఱ వజ్రం. లేక ముత్యం. ఉత్తర భారతదేశంలో నేటికీ బ్రాహ్మణులను పండిట్‌జీ (పండితులవారు) అని గ్రామీణ ప్రాంతంలో గౌరవంగా పిలుస్తారు. ప్రాచీన కాలంలో వేదశాస్త్రాలు అధ్యయనం చేసినవారిని పండిట్‌జీ అనేవారు. క్రమంగా కాలం గడిచే కొద్దీ ఈ పదం దాదాపు బ్రాహ్మణులందరికీ వర్తించింది. అయితే జవహర్‌లాల్ నెహ్రూ నిజమైన పండిట్‌జీ. ఆ పదం ఆయన యెడ సార్థక నామం అయింది.

నెహ్రూ అనేపదం వారి ఇంటి పేరు. ఆయన సారస్వత బ్రాహ్మణ వంశానికి చెందిన కాశ్మీరీ బ్రాహ్మణుడు. పర్షియన్ భాషలో 'నహర్' అంటే నీటి ప్రవాహము, కాలువ అని అర్థం. ఆయన పూర్వీకులు నది ఒడ్డున నివసించేవారు కాబట్టి 'నహర్'లనే పేరువచ్చింది. క్రమంగా అదే నెహ్రూ అయింది. నెహ్రూ పూర్వీకులలో కొందరు ఢిల్లీకి చేరుకున్నారు. తండ్రి మోతీలాల్ నెహ్రూ నివాసం హిందువులకు పరమపుణ్యతీర్థమైన త్రివేణీ సంగమంగా పిలువబడే అలహాబాద్ అయింది. అలహాబాద్ ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నది. పండిత జవహర్‌లాల్ నెహ్రూ అలహాబాద్‌లోనే నవంబర్ 14వ తేదీ 1889వ సంవత్సరంలో జన్మించాడు. ఆ కుటుంబ సంతానంలో ఆయన పెద్దవాడు.

నెహ్రూ తండ్రి మోతీలాల్ నెహ్రూ తల్లి స్వరూపరాణి. ఢిల్లీలో ఉండగానే లాయరుగా విద్యను అభ్యసించిన మోతీలాల్ నెహ్రూ కుటుంబాన్ని అలహాబాద్‌కు మార్చి అక్కడే స్థిరపడ్డాడు. వృత్తిలో ఆయన కొద్దికాలంలోనే గొప్ప న్యాయవాదిగా పేరు సంపాదించి పలుకుబడి ధనం, బాగా ఆర్జించగలిగాడు. అంతేగాకుండా 1885లో స్థాపించబడిన అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీలో ఆయన ప్రముఖుడైన నాయకుడు అయినాడు. నెహ్రూకు ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. పెద్దామె పేరు విజయలక్ష్మి. ఆమె తరువాతి కాలంలో గొప్ప నాయకురాలిగా వెలుగొందింది. ఐక్యరాజ్యసమితి భద్రతా సమితికి నాటికీ నేటికీ ఏకైక మహిళా అధ్యక్షురాలిగా పనిచేసింది. రెండవ ఆమె కృష్ణ. ఆమె హాథీసింగ్‌ను వివాహం చేసుకొని కృష్ణ హాథీసింగ్‌గా గృహిణియై స్థిరపడింది. అలహాబాద్‌లో నెహ్రూ కుటుంబం వారి స్వగృహం ఆనంద భవన్‌లో ఉండేవారు. అది చాలా పెద్దదైన విశాలమైన భవంతి. ఆ భవనంలో రెండు ఈతకొలనులు, గుఱ్ఱాలశాలలు నౌకర్లు చాకర్లతో నిండి ఉండి ఒక పెద్ద ప్రభువు నివాసస్థానంవలె ఉండేదట. ఇలాంటి మహారాజభోగం కలిగిన సంపన్న కుటుంబంలో జవహర్‌లాల్ నెహ్రూ పుట్టాడు. ఆయనకు 11 (పదకొండు) సంవత్సరాల వయస్సు వచ్చేవరకు ఇంట్లో ఆయన ఒక్కడే సంతానం. ఆ తరువాత విజయలక్ష్మి పండిట్ జన్మించింది.

నెహ్రూ కుటుంబంలో భారతీయ జీవన విధానం కంటే ఆంగ్ల వాతావరణమే ఎక్కువగా ఉండేది. ఎక్కువగా ఇంట్లో ఆంగ్లభాషే మాట్లాడబడుతూ ఉండేది. ఆయన బాల్యం అంతా విదేశీ ఇంగ్లీషు అధ్యాపకుల బోధనతో ఇంటివద్దనే గడచిపోయింది. ఇంటివద్ద ఇంగ్లీషువారి ఆచారాలు, సంస్కృతి సంప్రదాయాలు, దుస్తులు ధరించే విధానం ఉన్నా, ఆ ఉపాధ్యాయులే హిందీ, సంస్కృతాలు కూడా ఆయనకు బోధించారు. బాల్యంలోనే అలాంటి శిక్షణ లభ్యం కావటంతో మోతీలాల్ నెహ్రూ సంతానం ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడ గలిగేటట్లుగా ఉండేవారు.

కొద్దికాలంపాటు బాగా పేరుపొందిన పాఠశాలలో అధ్యయనం తరువాత 15 సంవత్సరాల వయసులో నెహ్రూ ఇంగ్లాండులోని హారో పాఠశాలలో విద్యను అభ్యసించటానికి వెళ్ళాడు. తరువాత ఆయన ట్రినిటీ కాలేజీలో విద్యను అభ్యసించి జీవశాస్త్రాలలో డిగ్రీ తీసుకొన్నాడు. అటు తరువాత ఆయన బారిస్టరు శిక్షణ కోసం లండన్‌లోని మిడిల్ టెంపుల్ న్యాయ శిక్షణ సంస్థలో చేరాడు. నెహ్రూ విద్యాధ్యయనంలో బాగా చురుకుగా ఉండేవాడు. అయితే హారోస్కూలులో 15 సంవత్సరాల వయసులో చేరిన ఆయన, విద్య పూర్తి అయ్యేంతవరకు భారతదేశం రాలేదు. అందువలన అవకాశం దొరికినప్పుడు సెలవులలో ఆయన ఇంగ్లాండులోని నాటకశాలలు, పురావస్తు ప్రదర్శనశాలలు, లండన్‌లోని నాట్య శాలలను సందర్శిస్తూ కాలం గడుపుతుండేవాడు. అంతేగాకుండా, ఐరోపా ఖండంలోని అనేక మహానగరాలను, దేశాలను సందర్శిస్తూ సెలవులను గడిపేవాడు. ఆ కాలంలో ఆయనను చూచినవారు, తరువాత కాలంలో ఆయనను గురించి, అందంగా, ఆకర్షణీయంగా, స్ఫురద్రూపిగా ఉండి, ఉత్సాహంగా అందరితో కలిసిపోయే మనస్తత్వంతో, తెలివితేటలు తొణికిసలాడుతున్నట్లు ఉండేవాడని అంటారు. ఆనాడు విద్యాభ్యాసం కోసం లండన్ నగరం చేరుకున్న అనేక మంది భారతీయ యువకులతో లండన్ నగరం నిండి ఉండేది. ఇంగ్లాండులోని ప్రజాస్వామ్య వాతావరణం, ఆ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మన దేశ యువకులను బాగా ఆకర్షిస్తుండేవి. ఆ యువకులు భారతదేశం స్వతంత్రంకోసం యువకులకు ఉత్తేజం కలిగించే అనేక కార్యక్రమాలను నిర్వహించేవారు. అందుచేత ఆయన చురుకుగా రాజకీయ కార్యక్రమాలలో, మిగిలిన భారత జాతీయ విద్యార్థులతో కలిసి పాల్గొంటుండేవాడు. ఆయన ఈ కార్యక్రమాలలో పాల్గొంటూ, క్రమంగా స్వేచ్ఛావాదం సామ్యవాదాల వైపు ఆకర్షితుడైనాడు. అంతేకాకుండా ఆ సమయంలో ఐరోపాఖండం యువకులలో పెరుగుతున్న స్వేచ్ఛావాద భావాలు, సామ్యవాద భావాలు ఆయనపై కొంత ప్రభావం చూపాయి.

ఇంగ్లాండు నుండి భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత నెహ్రూకు కమలాకౌల్ అనే యువతితో వివాహం నిశ్చయం చేయబడింది. అప్పటికి నెహ్రూ వయస్సు ఇరవై ఏడుసంవత్సరాలు. కమల వయస్సు పదహారు సంవత్సరాలు. వారి వివాహం 1916వ సంవత్సరం ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన జరిగింది. కమలానెహ్రూ పూర్తి సనాతన భావాలు ఉన్న వాతావరణంలో పెరగటంచేత, పూర్తి హిందూ సంప్రదాయాలను అనుసరిస్తూ కుటుంబ వ్యవహారాలకు మాత్రమే పరిమితమైన స్త్రీ. కానీ నెహ్రూ ఆంగ్ల వాతావరణంలో

పెరిగినవాడు కావటం, ఆంగ్లేయ సంస్కృతిని సంపూర్తిగా వంటబట్టిన కుటుంబంలో పెరగటంచేత ఆ నవ దంపతులకు మొదట్లో అంత బాగా పొసగేది కాదు. దానితో కొద్దికాలంపాటు వారి సంసారం ఒడిదుడుకుల పాలైంది. వారి వివాహమైన కొద్దికాలంలోనే ఆ దంపతులకు ఒక కొడుకు పుట్టి కేవలం రెండు రోజులు మాత్రమే బ్రతికి మరణించాడు. తరువాత 1919వ సంవత్సరం నవంబర్‌లో వారికి ఇందిరా ప్రియదర్శిని అనే కూతురు పుట్టింది. ఆమే తరువాత పెరిగి పెద్దదై, అనంతర కాలంలో భారతదేశ అయిదవ ప్రధానమంత్రిగా పని చేసిన శ్రీమతి ఇందిరాగాంధీ.

బారిస్టరు వృత్తిని స్వీకరించటానికి ఇంగ్లాండులో శిక్షణ పొందివచ్చిన నెహ్రూ న్యాయవాదిగా ప్రాక్టీసును ప్రారంభించాడు. ఆ వృత్తిలో ఆయన కూడా తన తండ్రివలెనే నిష్ణాతుడై ధనము, పేరు సంపాదిస్తున్న కాలంలోనే, భారతదేశంలో ఆనాడు నడుస్తున్న రాజకీయాలవైపు ఆయన ఆకర్షితుడైనాడు. సరిగా అదే సమయంలో మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్నది. ప్రపంచ యుద్ధంలో పాల్గొంటున్న నాటి మన పాలకులైన బ్రిటిష్ వారికి, భారతదేశ ప్రజల మధ్య ఏర్పడిన విభేదాలవలన ఉద్భవించిన రాజకీయాలు దేశాన్ని బాగా ప్రభావితం చేస్తున్న కాలం అది. ఆ కాలంలో కాంగ్రెస్ పార్టీలో రెండు రకాలైన వర్గాలు ఉండేవి. మొదటివర్గం వారు భారతదేశానికి స్వాతంత్ర్యం అక్కరలేదు గానీ, పరిపాలనలో కొంత భాగస్వామ్యం ఇస్తే చాలనుకొనేవారు. వారిలో మోతీలాల్ నెహ్రూ, విఠల్‌భాయి పటేల్ (సర్దారు పటేలు పెద్దన్న) మొదలైన మితవాద నాయకులైతే, రెండవవర్గంవారు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనేవారు బాలగంగాధర తిలక్, బిపిన్‌చంద్రపాల్, లాలాలజపతిరాయ్ మొదలైన అతివాద నాయకులు. అయితే 1916వ సంవత్సరంలో లక్నోలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో రెండు వర్గాల మధ్య సమస్యలు సడలిపోయి ఒకటి కావటం జరిగింది. కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు నెహ్రూ తండ్రి మోతీలాల్ నాయకత్వంలో ఏకమైన మితవాదులు, అతివాదులు భారతదేశానికి స్వపరిపాలన, డొమినియన్ ప్రతిపత్తి మాత్రం చాలనే అభిప్రాయాలను ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యక్తీకరించింది. తన తండ్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నెహ్రూ కాంగ్రెస్ భావాలను జీర్ణించుకోలేక అంతకంతకు నిరుత్సాహపడ్డాడు. అంతేగాక కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలు ఆంగ్లేయుల యెడ వహించే సానుభూతి, కొంత మెతక వైఖరి జవహర్‌లాల్ నెహ్రూకు సుతరామూ నచ్చలేదు. తన తండ్రి భావాలు కూడా ఆయనకు అంతగా రుచించలేదు. అయినా నెహ్రూ భావాలు, నాయకత్వ లక్షణాలను గమనించిన అనేకులు ఆయనను భావి నాయకునిగా భావించినా, మహాత్మా గాంధీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bharata+Pradhana+Mantrulu**

* * *